# సకల జనులు మెచ్చిన మ్యానిఫెస్టో



సకల జనులు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉన్నది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన మ్యానిఫెస్టోను చూసి రంగారెడ్డి జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసరా, దివ్యాంగుల ఫించన్ పెంపు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు జీవన భృతి, రూ.400కే వంటగ్యాస్ సిలిండర్, రైతుబంధు సాయాన్ని పెంపుతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



### ఆరోగ్యరక్ష పథకం పేదలకు భరోసా

ఆరోగ్యలక్ష్మి పథకంతో ఇంటిల్లిపాదికి ప్రైవేటు దవాఖానల్లో వైద్యం చేసుకునేందుకు రూ.15లక్షల వరకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నది. కేసీఆర్ సార్ పెట్టిన పథకాలతో పేద కుటుంబాలకు మరింత భరోసా కలిగింది. ఈసారి ఎన్నికల్లోనూ సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

– కుమ్మరి పద్మమ్మ తలకొండపల్లి మండలం



### మా దేవుడు కేసీఆర్..

కడుపునిండా బువ్వ తింటున్నామంటే దానికి కారణం కేసీఆరే. రూ.2016 పింఛన్ ఇస్తున్న దేవుడు. మా కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్‌కే మా మద్దతు. పింఛన్‌ను రూ.5016 పెంచుతామనడం కొండంత ధైర్యం వచ్చింది. ఎవరెన్ని మాటలు చెప్పినా కారుకే ఓటు వేస్తాం.

– మంతని సత్తమ్మ (జాపాల)(మంచాల)



### రైతుబంధుపై సీఎం నిర్ణయం హర్షణీయం..

రైతు బిడ్డగా రైతుబంధు సాయంపై సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం. ఇప్పటికే ఏడాదికి ఎకరాకు రూ.10వేలు సాయం అందిస్తున్న ప్రభుత్వం.. తాజాగా రూ.16వేలు అందిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషకరం. రైతులంతా బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తారు.

– గంగిడి భూపాల్‌రెడ్డి, హైతాబాద్(షాబాద్)



### సారు వెంటే అందరూ..

సౌభాగ్యలక్ష్మి పథకం మహిళలకు వరం. ఈ పథకంలో అర్హులకు నెలకు రూ.3 వేలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం గొప్ప విషయం. కేసీఆర్ సారు వెంటే అందరూ ఉంటారు. హ్యాట్రిక్ విజయం ఖాయం.

– పాశం అర్చన, కౌన్సిలర్, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ



### పేదలకు ఎంతో ఊరట..

ముఖ్యమంత్రి కేసీఆర్ పేద, మధ్య తరగతి ప్రజల బాధలను అర్థం చేసుకుని అర్హులైన వారికి రూ.400 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాననడం పేదలకు ఊరట. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను విపరీతంగా పెంచింది. సీఎం కేసీఆర్‌కు మహిళా లోకం తరపున కృతజ్ఞతాభివందనాలు.

– సబావత్ సరితారాజూనాయక్, మోకిల (శంకర్‌పల్లి)



### పేదలకు కొండంత అండ..

పేదలకు సీఎం కేసీఆర్ కొండంత అండ.. నిత్యం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధినే కాంక్షించే గొప్ప నాయకుడు. ప్రస్తుత మ్యానిఫెస్టోతో సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 'కేసీఆర్ బీమా–ప్రతి ఇంటికీ ధీమా' పథకాన్ని వర్తింపజేయడం గొప్ప విషయం.

– సిల్వేరు కృష్ణయ్య, కడ్తాల్ మండలం



### కేసీఆర్ మా దేవుడు..

సీఎం కేసీఆర్ మా దేవుడు. ఇప్పటికే ప్రతి నెలా రూ.2016 ఇస్తున్నాడు. దాన్ని రూ. 5016కు పెంచుతానని చెప్పడం చాలా సంతోషాన్ని కలిగించింది. ఖర్చులు ఎలా పెరుగుతాయో అలాగే పింఛన్ కూడా పెరుగుతుంది. సీఎం కేసీఆర్‌కే ఓటు వేస్తా.

– పెండ్యాల చంద్రమ్మ, కొత్తూరు



### పేదల సంక్షేమానికి పెద్దపీట

సీఎం కేసీఆర్ పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఎన్నికల మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు ప్రయోజనకరంగా ఉన్నది. సీఎం కేసీఆర్ బీమా పథకం ప్రతి పేద వాడికి వరం లాంటిది. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ బీమా పథకం వర్తించేలా మ్యానిఫెస్టో ఉన్నది. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పేదల కోసమే ఉంటుంది.

– ఎంఏ జీనత్‌రవూఫ్, మాజీ సర్పంచ్, మొయినాబాద్



### అన్ని వర్గాలకు సమ న్యాయం..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ మ్యానిఫెస్టో ప్రవేశ పెట్టారు. సీఎం కేసీఆర్ చేస్తా అని మాట ఇస్తే వందకు వంద శాతం అమలు చేసి చూపిస్తారు. చెప్పింది చెప్పినట్లుగానే మ్యానిఫెస్టో పక్కగా అమలు చేస్తారు.

– జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్(నందిగామ)



### మళ్లీ సీఎం కేసీఆర్ సారే వస్తరు..

దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్‌ను పెంచుతామని హామీ ఇవ్వడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. ముచ్చటగా మూడో సారి మళ్లీ సీఎం కేసీఆర్ సారే వస్తరు.

– కరికె కిష్టయ్య, ఆసరా పింఛన్ లబ్ధిదారు, దేవునిఎర్రవల్లి గ్రామం, చేవెళ్ల మండలం



### బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చాలా బాగుంది..

సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చాలా బాగుంది. అందరికి న్యాయం చేకూరేలా పథకాలను ప్రవేశ పెట్టడం సంతోషకరం. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలి.

– లక్ష్మణ్, లింగారెడ్డిగూడ గ్రామస్తుడు



### సీఎం కేసీఆర్ నిర్ణయం సంచలనమే..

ప్రజల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఆలోచిస్తారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా సంచలనమే. సీఎం కేసీఆర్ అమలు చేసిన మ్యానిఫెస్టోకు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం.

– ప్రియాంకగౌడ్, ఎంపీపీ నందిగామ



### బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం..

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఊహించని విధంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం.

– పొన్న స్వప్నారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్(షాబాద్)



### కేసీఆర్ సారు బాగుండాలి..

సీఎం కేసీఆర్ సారు పేదల పక్షపాతి. కేసీఆర్ సారు బాగుండాలి. రేషన్ బియ్యం కోటా పెంచి ఒక్కొక్కరికీ 6 కిలోలు ఉచితంగా ఇస్తుండు. మళ్లీ అధికారంలోకి వస్తే సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పడం చాలా గొప్ప విషయం.

– కడారి మంగమ్మ, జంగారెడ్డిపల్లి ఆమనగల్లు మున్సిపాలిటీ



### ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం..

ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రభుత్వం గతంలో ఉన్న ఆరోగ్య శ్రీ పథకం రూ.5 లక్షల గరిష్ఠ పరిమితిని రూ. 15 లక్షలకు పెంచడం హర్షణీయం. నేడు కేసీఆర్ అధికారంలోకి వస్తే కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుంది.

– కొమ్ము ప్రసాద్ , ఆమనగల్లు మున్సిపాలిటీ



### కేసీఆర్ ప్రజలందరి మనిషి..

సీఎం కేసీఆర్ ప్రజలందరి మనిషి. ప్రతి మహిళకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ప్రతి నెలా పింఛన్ రావడం వల్ల కుటుంబానికి ఆసరాగా ఉంటుంది. పింఛన్ పెంచితే మాకు చాలా ఆనందం. మా మద్దతు కేసీఆర్‌కు ఇస్తాం.

– కట్ట చిన్న వెంకమ్మ , మాడ్గుల గ్రామం, మాడ్గుల మండలం



### ప్రజల క్షేమానికై సంక్షేమ పథకాలు

సీఎం కేసీఆర్ ప్రజల క్షేమానికై సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుండు. రైతు బీమా తరహాలో తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి రూ. 5లక్షల బీమా కల్పిస్తామని ప్రకటించడం సంతోషకరం. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది.

–యాదమ్మ, (షాద్‌నగర్‌టౌన్)



### కాంగ్రెస్‌కు బైర్లు కమ్మేలా మ్యానిఫెస్టో

కాంగ్రెస్ పార్టీ నాయకుల కండ్లు బైర్లు కమ్మేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటించారు. మూడోసారి అధికారం ఖాయం. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. అన్నివర్గాలకు అండలం దక్కేలా మ్యానిఫెస్టో ఉన్నది. అర్హులకు సన్న బియ్యం అందిస్తామని చెప్పి పేదలకు పెద్ద దిక్కుగా మారారు. – సిద్దెంకి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు



### సన్నబియ్యం పంపిణీ హర్షణీయం

సన్నబియ్యం పంపిణీ చేయాలని మ్యానిఫెస్టోలో ప్రకటించడం హర్షణీయం. ఎన్నికల హామీలే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు ఉన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే మద్దతుగా ఉన్నారు.

– కొంతం సునీత,తుర్కయంజాల్ మున్సిపాలిటీ



### రూ. 400 లకే గ్యాస్ సిలిండర్..

రూ. 400లకే సిలిండర్ ఇస్తే మహిళల కష్టాలకు చెక్ పడుతుంది. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. నెలనెలా రూ. 1000 పెట్టి సిలిండర్ కొనలేకపోతున్నాం. నాలాంటి పేద మహిళలకు రూ.400లకే సిలిండర్ వస్తే అంతకన్నా కావాల్సింది ఏముంటుంది.

– బైండ్ల కిష్టమ్మ, కొత్తూరు